# Biblical Foundations For Freedom

Releasing God's Life-changing Truth To A New Generation

ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయ

# "ఆందోళనలను" అధిగమించుట

## సమాధానము వెదుకుట - దేవుని కనుగొనుట





Rev. Paul Bucknell U.S.A.

# వినయము

# మరియు

# శ్రమ

THE GODLY MAN

When God touches a man's life

దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

# దైవ జనుడు

## విషయసూచిక


అతిశయించక తగ్గించుకొనుము

వినయము యొక్క రహస్యము

దీన సేవకుడైన యేసు యొక్క ప్రతిరూప చిత్రము.

వినయము మరియు శ్రమ

బహుమానములు వెదుకుట

వినయము యొక్క మాదిరి

వినయము యొక్క రకములు

యేసు - వినయము యొక్క స్థాపకుడు

వినయము మరియు నాయకత్వము

శరీరముకై చనిపోవుట

మోషే నుండి నేర్చుకొనుట

వినయము నేర్చుకొనుటపై సాక్ష్యములు



రచయిత :

రెవ. పాల్ బక్‌నెల్ USA

అనువాదకులు :

పాస్టర్ ప్రేమానందం

విజయనగరం

# "అతిశయించక తగ్గించుకొనుము"

వినయమును గూర్చి నేర్చుకొనుచున్నప్పుడు మనకు ఆశ్చర్యము కలుగును. ఎందుచేతననగా తగ్గించుకొనువారు సాత్వికులు, కేవలము పేదవారు, రోగులు లేదా అనాదులుగా బావిస్తువుంటాము. అయితే సర్వోన్నతుడైన దేవుడ వినయమునకు ఆధారభూతుడైయున్నాడు.

వినయము నిర్లక్ష్యము చేయబడినప్పటికి క్రైస్తవ జీవితములో ఫలభరితులగుటకు వినయము పునాది సిద్ధాంతము. వేరొక విధముగా చెప్పాలంటే అభివృద్ధి, జ్ఞానము, ఓర్పు, ఆశీర్వాదములు, రక్షణ, మంచి సంబంధములు కలిగివుండుటకు వినయము రహస్యమైయున్నది. నేను వినయమును గూర్చి చదువుచున్నప్పుడు నేను నిజముగా ఏమైవున్నానో తెలుసుకున్నాను. నేను ఇతరులవలె అనేక సిద్ధాంతములను గూర్చి చదివానుగాని తగ్గింపును గూర్చి మాత్రము ఎక్కువ నేర్చుకున్నాను. సర్వోన్నతుడైన దేవుడు దీర్ఘశాంతుడైయున్నాడు అని మనము గ్రహించవలెను.

మన ధ్యానములో లేఖనములలో గొప్ప వాక్య భాగములను ధ్యానించనైయున్నాము. మన గొప్పవారము ఆవ్వాలంటే దానికి వినయము ఒక్కటే మార్గము. చీకటిలో ఆయనతో నడవకుండగ దేవుడు ఏ మనుష్యుని ఉన్నతమైన స్థానమునకు తీసుకెళ్లడు. కృపగలవాడను, మహిమగలవాడైన యేసు క్రీస్తు వలన మన మార్గములు చక్కగా పదునుచేయబడు చున్నవి.

## వినయము యొక్క నిర్వచనము


దేవుని యెదుట మనము నిజముగా ఏమైయున్నామో దానిని అంగీకరించుటయే వినయము యొక్క అర్థము.

**వినయము గూర్చి మనము ఎందుకు చదువవలెను ?**

1. దేవునికి గొప్ప మహిమ తెచ్చుటకొరకు చదువవలెను.
2. ఆనందముతో మన సహోదరునికి సేవచేయుటకు చదువవలెను.
3. గర్వము వలన పడిపోకుండా మనలను మనము కాపాడుకొనుటకు చదువవలెను.
4. దేవుని సేవ చేయుటలో గొప్ప ఆనందము కలిగివుండుట కొరకు వినయమును గూర్చి చదువవలెను.

# వినయము యొక్క రహస్యము

వినయము యొక్క రహస్యమును మనము ఎరిగిన యెడల ఆనందములో ఎదుగగలము. శ్రమ వచ్చినప్పుడు దాని అంగీకరించగలము. శ్రమలు మనలను తాకునప్పుడు దేవుడు మనలను సంరక్షించునని నమ్మగలము. ఒకసారి ఈ రహస్యమును ఎరిగినయెడల మనము విస్మయమొందుదుము.




**ఈ సూత్రము విషయమై లేఖనములు చాలా తేటగా తెలియచేయుచున్నవి.**

వినయము ఎదుగుదలకు మార్గము. అది జీవితము యొక్క ఆరంభము. నిరాధారముగా ఒక వ్యక్తి జన్మించినపుడు అతడు ఎదుగగలడు. అతడు ఒకసారి పెద్దవాడైనప్పుడు ఇక ఎదుగడు. చిన్నపిల్లలవలె వుండమని యేసు మనకు చెప్పెను.

"మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనేగాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". మత్తయి 18:3

యేసు మరల దేవుని రాజ్యములో ప్రవేశించుటను గూర్చి మత్తయి 5:3లో తెలియచేయుచున్నాడు.

"ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది"

జీవితములో వచ్చే క్లిష్టపరిస్థితులు మనలను నలుగగొట్టుటకు కాదు గాని మనం తగ్గించుకొనుట కొరకు రూపించబడినవి అని మనము పరిపూర్ణమైన జీవితము జీవించునట్లు వాటి యొక్క అనుభవములు ద్వారా నేర్చుకొనుచున్నాము. అటువంటి అనుభవములు మన విజయమునకు బెదిరింపులు కాదు గాని అవి నిజమైన విజయమునకు మార్గములు. ఉదా:- ఒక విద్యార్థి తాను చాలా తెలివైనవాడననీ అనుకొని అతడు తక్కువ నేర్చుకుండేవాడు. అతడు కొత్త జ్ఞానమును పొందుటకు ఆశపడడు. అతడు ఒక అల్పాహారశాఖవద్ద నిలబడి తృప్తిచెందిన వ్యక్తివలె తన జ్ఞానమును లేదా తెలివిని చూసుకొంటాడు. అది చాలా చక్కగా వుంటాది. ఎందుకంటే అది అతనికి ఆశపుట్టిస్తుంది. అయితే నిజముగా అది అతనికి అవసరం లేదు. వినయముగల వ్యక్తి ఆరీతిగా చేయడు. అతడు అక్కడ వుండి నేర్చుకుంటాడు. అతడు నిజముగా తన అవగాహన కొరకు జ్ఞానము నేర్చుకుంటాడు.

"అహంకారము వెంబడి అవమానము వచ్చును. వినయముగల వారి యొద్ద జ్ఞానమున్నది" సా మె. 11:2

మనమంతట మనము దేవుని యెదుట తగ్గించుకొనవలెనని ప్రభువు మనలను పిలుచుచున్నాడు. మనకు మనం తగ్గించుకొనునప్పుడు కొన్ని కష్టములను ఎదుర్కొనవలసి వుంటుంది.

"అతనికంటే ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తనయింటికి వెళ్లనని మీతో చెప్పుచున్నాను. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను" లూకా 18:14.

ఈ రహస్యమును మన మనస్సులో వుంచుకొని, నాయకత్వము, సేవతత్వము, శోధన, శిష్యత్వము మొదలగు వాటిపై యోచించెదము. వినయమును గూర్చి లోకము అవగాహన చేసుకొనలేదు గాని క్రైస్తవుడు అవగాహనచేసుకొని గ్రహించగలడు.

బాప్తీస్మము ఇచ్చు యోహాను దీనిని గూర్చి తేటగా తెలియజేయుచున్నాడు.

**'ఆయన హెచ్చవలసియున్నది, నేను తగ్గవలసియున్నది" యోహా 3:30**

**మనచుట్టువున్న ప్రకృతిని బట్టి దేవుడు ఈ సత్యమును ఉదహరించెను.**

మనము నిజముగా "తగ్గింపును" గూర్చి గ్రహించగలముగాని దాని తెలుసుకొనము. మనము ఒకసారి ఆలోచించుసట్టితే; చెట్టు యొక్క ఆకులు రాలిపోయినపుడు చెట్టు దానికున్న మహిమను, అందమును కోల్పోతుంది. విత్తనములు చల్లినపుడు అవి మట్టిలో పడి నూతన జన్మనిచ్చును. ఆ రీతిగానే మనము కూడా తగ్గించుకొనుట వలన నూతన ఫలములను మంచివాటిని ఇతరులకు చూపించగలము.

యేసు క్రీస్తు మనకు ఏ రీతిగా మాదిరి చూపియున్నాడో మనము చూడగలము.


# దీన సేవకుడైన యేసు యొక్క ప్రతిరూప చిత్రము

## యెషయ 53

యేసు క్రీస్తు యొక్క ప్రేరణాత్మకమైన ఉదాహరణలు తన్ను తాను ఉపేక్షించుకొని సిలువను ఎత్తుకొని ఆయనను వెంబడించమని మనకు సవాలు విసురుచున్నవి.

మనము ఆయనతోకూడా పరిపాలించునట్లు మన కొరకు శ్రమ నొందుటకై ఆయన భువికి ఏతెంచెను. పరిపూర్ణము కాని వారు కొరకు పరిపూర్ణుడైనవాడు అంతగా తగ్గించుకొనిన యెడల ఇతరులకు సేవ చేయుటలో మనము మరి ఎంతగా తగ్గించుకొనవలెను? ( యెషయ 52:13-53.)

యెషయ 52:13-53:12
సేవకుని పాట 4




| | | |
|---|---|---|
| ఎ. నేరవేర్పులు యెష (53:13-15)<br>1. సేవకుని మహిమ (13)<br>2. సేవకుని శ్రమ (14)<br>3. సేవకుని విమోచన (15)<br>(పేతురు 1:1-2) | ఆయన లేవబడి, ఎత్తబడి, ఉన్నతమైన స్థానమునకు హెచ్చింపబడను.<br>యెహోవా సేవకుడు మొదటిగా భువికి ఏతెంచవలెను.<br>(అపో 2:33; 5:31; ఫిలి 2:9)<br>క్రీస్తు హెచ్చింపబడవలెను. | 13. ఆలకించుడి, నా సేవకుడు వివేకముగా ప్రవర్తించును. అతడు హెచ్చింపబడి ప్రసిద్ధుడై మహా ఘనుడుగా ఎంచ బడును.<br>14. నిన్ను చూచి ఏ మనిషి రూపముకంటే అతని ముఖ మును నర రూపము కంటే అతని రూపమును చాలా వికారమని చాలా మంది యేలాగు విస్మయమొందిరో.<br>15. అలాగే అతడు అనేక జనములను చిలకరించును. రాజులు అతని చూచి నోరు మూసికొనెదరు. తమకు తెలియజేయబడని సంగతులు వారు చూచెదరు తాము వినని దాని గ్రహింతురు. |
| బి. కలవరపరిచే సేవకుని యొక్క పరిచర్య ( యెష 53: 1-3)<br>1. సేవకుని పని యొక్క ప్రతిబింబము (1-2)<br>ఎ. నమ్మశక్యము కానిది (1)<br>బి. సేవకుని స్వభావము విస్మయ పరచుట -2<br>2. సేవకుని వ్యక్తి యొక్క ప్రతిబింభము -3 | జీవిత సమస్యకు సమాధానము కొరకు ఎదురుచూచిన దూర దేశపు నాయకులకు ఒక బలమైన రోమా నాయకునిచే సమాధా నము ఇయ్యబడెను. | మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మును ?<br>యెహోవా బాహువు ఎవనికి బయలు పరచబడెను ?<br>లేత మొక్కవలెను ఎండిన భూమిలో మొలిచిన మొక్కవలెను అతడు ఆయన యెదుట పెరిగెను. అతనికి సురూపమైనను సొగసైనను లేదు. మనమతని చూచి, అపేక్షించునట్లుగా అతని యందు సురూపము లేదు.<br>అతడు తృణీకరింపబడినవాడును ఆ యేనవ. మనుష్యులవలన విసర్జింప బడిన వాడును వ్యసన క్రాంతుడను గాను వ్యాధి ననుభవిం చువాడును, మనుష్యులు చూడనొల్లని వాడుగాను ఉండెను.<br>అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నిక చేయక పోతిమి (యెష 53: 1-3) |

| | | |
|---|---|---|
| సి. మన కొరకు సేవకుడు శ్రమ నొందుట (యెష 53:4-6)<br>1. మన పాపము, మన అపార్థము (4)<br>2. ఆయన శ్రమలు, మన అతిక్రమములు ( 5-6 ) | ఎ ఆయన శ్రమలకు కారణములు (5ఎ)<br>బి ఆయన శ్రమలకు ఫలితములు (5 బి)<br>సి మన బాధలకు కారణములు (6)<br>యేసు సిలువపై ఘోరమైన శ్రమ నొందెను. దేవుడు ఆయనయందు ఇష్టపడునట్లుగా అతడు ప్రజలను బాగుచేసెను. వాస్తవానికైతే యేసు మన పాపముల నిమిత్తము చనిపోయెను. | నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను. అయి నను మొత్తబడిన వానిగాను, దేవుని వలన బాధింపబడిన వానిగాను, శ్రమ నొందిన వానిగాను మనము తనిని ఎంచితిమి. మన అతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచ బడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థతకలుగుచున్నది. మనమందరము గొర్రెలవలె త్రోవ తప్పి పోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మన అందరి దోషమును అతని మీద మోపెను. (యెష 53 : 4-6 ) |
| డి. సేవకుడు ఇష్టపూర్వకముగాను, నిష్కపటముగాను శ్రమ నొందుట. (యెష 53: 7-9)<br>1. ఇష్టపూర్వకముగా శ్రమ నొందెను (7) మత్త 26:63, 27: 12-14<br>2. మరణ తీర్పు కొరకు శ్రమనొందెను (8)<br>3. నిష్కపటముగా చనిపోయెను (9). | "ఆయన సమాధి దుష్టులతో చేయించబడెను" ఆయన వారితో చనిపోతే వారితోనే ఆయన సమాధి చేయబడినట్టు ఆశించి యుండెడివారు. అయితే ఆయన ఆ రీతిగా చనిపోలేదు.<br>దేవుడు నిన్ను శ్రమల వెంబడి వెళ్ళమని అడిగినపుడు, నీవు ఫిర్యాదు చేస్తావా? లేక దేవుడు నీ కష్టములలో కాపాడుతాడని యేసు యందు నమ్మిక యుంచుతావా?<br>కొన్ని ఆలోచనలు వ్రాయండి. | అతని దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొర్రె పిల్లయు, బొచ్చు కత్తిరించు వాని యెదుట గొర్రెయు మౌనముగా యుండునట్లు అతడు నోరు తెరువలేదు. అన్యాయపు తీర్పు నొందిన వాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల అతిక్రమ మును బట్టి మొత్తబడెను కదా. సజీవుల భూమిలో నుండి అతడు కొట్టివేయబడెను. అయినను అతని తరము వారిలో ఈ సంగతి ఆలోచించిన వారెవరు? అతడు మరణమైనప్పుడు భక్తి హీనులకు అతనికి సమాధి నియమింప బడెను. (యెష 53 : 7-9 ) |
| సి. సేవకుని శ్రమ యొక్క ఉద్దేశ్యము (యెష 53: 10-12)<br>1. దేవుని కృపగల చిత్తము (10)<br>2. ఒక అద్భుతమైన త్యాగము (11)<br>3. ఆయన మరణము వలన ఆశీర్వాదములు (12) | ఇతరుల కొరకు చనిపోవుటకై యేసు ఇష్టపూర్వకముగా వర్ణిం చెను. లేదా ప్రతీ రూపమును చిత్రించెను.<br>అనేకుల పాపము నిమిత్తమై ఆయన మౌనముగా, వినయముతో సిలువ యొద్దకు వెళ్లెను.<br>దేవుడు నిన్ను శ్రమ వెంబడి వెళ్ళమని అడిగినయెడల నీవు ఫిర్యాదు చేస్తావా? లేక నీ కష్టము కాపాడుతాడని యేసుయందు నమ్మికయుంచుతావా? | అతని నలగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను. ఆయన అతనికి వ్యాధి కలుగ జేసెను. అతడు తన్నుతానే అపరాధ పరిహారార్థ బలిచేయగా అతని సంతానము చూచును. అతడు దీర్ఘాయుష్మంతుడగును.<br>యెహోవా ఉద్దేశ్యము అతని వలన సఫలమగును.<br>అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందెను. నీతి మంతుడైన నా సేవకుడు జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానము చేత అనేకులను నిర్దోషులుగా చేయును.<br>కావున గొప్ప వారితో నేనతనికి పాలు పంచి పెట్టెదను. గనులతో కలిసి అతడు కొల్ల సొమ్ము విభాగించు కొనును. యేలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధార పోసెను. అతిక్రమము చేయు వారిలో ఎంచబడిన వాడయ్యెను. తిరుగుబాటు చేసినవారి గూర్చి విజ్ఞాపనము చేసెను. (యెష 53 : 10-12) |

**దేవుడు ఆయనకు చెప్పిన రీతిగా యేసు ఇతరుల కొరకు ఇష్టపూర్వకముగా చనిపోవుటకై తన ప్రతిరూప చిత్రంను వర్ణించెను. దీనముగాను మౌనముగాను అనేకుల పాపములకొరకు ఆయన సిలువ యొద్దకు వెళ్లెను. ప్రజలందరూ దేవుని పిల్లలగుటకు ఆయన మరణము మనలను నీతిమంతులుగా చేయుచున్నది.**

**దేవుని కృపను బట్టి కృతజ్ఞతలు చెల్లించెదము !!!**

# వినయము మరియు శ్రమ

### యెషయా 53 పై ప్రతిబింబాలు

### యెషయ 52 : 13-53

- మనం సంతోషము కలిగి వుండాలని ఆశించి నప్పుడు మనము ఎల్లప్పుడు శ్రమలను వదిలించు కుంటాము.
- ఏదో ఒక మంచి ఉద్దేశ్యము కలిగివుంటేనే తప్ప ఎవరును శ్రమ పడుటకు ఇష్టపడరు.
- శ్రమ యొక్క ఉద్దేశ్యమును మనము ఎరిగినప్పుడు దానిని సహించుటకు శక్తిమంతులమౌతాము.
- క్రైస్తవులు తప్పక శ్రమలు సహించవలెను.
- ప్రతి సంఘము తన భవిష్యత్తును కలిగివున్నది.

  ఉదా స్ముర్న - శ్రమను (హింస) ఎదుర్కొనవలెను ( ప్రక 2:10).

  ఫిలదెల్ఫియా- సంఘము ప్రత్యేకింపబడెను. ( ప్రక 3:10).
- మనకు శ్రమ వచ్చినప్పుడు ఆశ్రమలో దేవుడు మంచి కార్యమును చేయునని మనం తెలిసి కొందుము.
- క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించు వారందరు హింస పొందుదురు " ( 2 తిమో 3:12)

వినయము మరియు శ్రమ

- దైవికమైన క్రైస్తవులు సాంఘీక, మతపరమైన పద్ధతులకు వ్యతిరేకముగా వుందురు.
- వినయములో శ్రమ గొప్ప పాత్రను పోషిస్తుంది. మనము సాధ్యమైనంతవరకు శ్రమలు లేకుండా వినయము కలిగివుండవలెను. అవసరమైన యెడల ఎటువంటి రోగము కలగినను హింస వచ్చినను దేవుని యందు నమ్మిక కలిగివుండవలెను.
- చాలామంది వినయముగా వుండుటకు అంగీ కరించరు. ఎందుచేతనంటే వారు లోకపు ఆలోచనలు కలిగివుంటారు.
- యెషయ 2:17 "అప్పుడు నరుల అహంకారము అణగ ద్రొక్కబడును. మనుషులు గర్వము తగ్గింపబడును. ఆ దినమున యెహోవా మాత్రమే ఘనత వహించును."
- యెషయ 13:11 " లోకుల చెడుతనమును బట్టియు దుష్టుల దోషమును బట్టియు నేను వారిని శిక్షింపబోవుచున్నాను. అహంకారుల అతిశయము మాన్పించెదను. బలాత్కారుల గర్వమును అణచివేసెదను".
- అపో 8:33 "ఆయన దీనత్వమును బట్టి ఆయనకు న్యాయ విమర్శ జరగకపోయెను. ఆయన సంతానము ఎవరు వివరింతురు? ఆయన జీవము భూమి మీద నుండి తీసివేయ బడినది".

# బహుమానములు వెదుకుట

**బహుమానము వైపు చూచుట :-** బహుమానముల వైపు చూడమని అనేక లేఖనములు మనలను ప్రోత్సాహించుచున్నవి. యెషయా 52:13 నుండి 53 వరకు మనం చూచిన యెడల సేవకుని శ్రమ యొక్క వాక్యములలో ఆయన యొక్క గొప్ప బహుమానమును గూర్చి తెలియజేయుచున్నది.

**యెషయా 52: 13**

ఆలకించుడి, నా సేవకుడు వివేకముగా ప్రవర్తించును. అతడు హెచ్చింపబడి ప్రసిద్ధుడై మహాబలుడుగా ఎంచబడును

**యెషయా 53:10-12**

అతని నలగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను. ఆయన అతనికి వ్యాధి కలుగ జేసెను. అతడు తన్నుతానే అపరాధ పరిహారార్థ బలిచేయగా అతని సంతానము చూచును. అతడు దీర్ఘాయుష్మంతుడగును. యెహోవా ఉద్దేశ్యము అతని వలన సఫలమగును.

అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందెను. నీతి మంతుడైన నా సేవకుడు జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానము చేత అనేకులను నిర్దోషులుగా చేయును.

కావున గొప్ప వారితో నేనతనికి పాలు పంచి పెట్టెదను. ఘనులతో కలిసి అతడు కొల్ల సొమ్ము విభాగించు కొనును. యేలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధార పోసెను. అతిక్రమము చేయు వారిలో ఎంచబడిన వాడయ్యెను. తిరుగుబాటు చేసినవారి గూర్చి విజ్ఞాపనము చేసెను.

**తగ్గించుకొనువానికొరకు లేఖనములలో వాగ్దానములు ఇయ్యబడెను.**

| | |
|---|---|
| 2 దిన 12:7 | **వారు తమ్మును తాము తగ్గించుకొనుట** యెహోవా చూచెను. గనుక యెహోవా వాక్కు షెమాయాకు ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను - వారు తమ్మును తాము తగ్గించుకొనిరి గనుక నేను వారిని నాశనము చేయక షీషకు ద్వారా నా ఉగ్రతను యెరుషలేము మీద క్రుమ్మరింపక త్వరలోనే వారికి రక్షణ దయచేసెదను |
| 2 దిన 32:26 | హిజ్కియా హృదయ గర్వమును విడిచి తానును యెరూషలేము కాపురస్థులను **తమ్ముని తాము తగ్గించుకొనిరి** గనుక హిజ్కియా దినములలో యెహోవా కోపము జనుల మీదకు రాలేదు. |
| 2 దిన 34:27 | దేవుడు పలికిన మాటలు నీవు వినునపుడు నా సన్నిధిని **నిన్ను నీవు తగ్గించుకొని** నీ వస్త్రములు చింపుకుని నా సన్నిధిని కన్నీరు విడిచితివి గనుక నీ మనవిని నేను ఆలకించితిని. |
| కీర్తన 37:11 | **దీనులు** భూమిని స్వతంత్రించుకుందురు. బహు క్షేమము కలిగి సుఖించెదరు. |
| సామె 15:33 | యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానాభ్యాసమునకు సాధనము. ఘనతకు ముందు వినయముండును. |
| సామె 22:4 | యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట **వినయమునకు** ప్రతిఫలము. ఐశ్వర్యమును ఘనతయు జీవము దాని వలన కలుగును. |
| సామె 29:23 | ఎవ్వని గర్వము వానిని తగ్గించును. **వినయ మనస్కుడు** ఘనత నొందును. |
| మత్త 23:12 | తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గించబడును. **తన్ను తాను తగ్గించుకొనువాడు** హెచ్చించబడును. |
| 1 పేతు 5:6 | దేవుడు తగిన సమయమందు మిమ్ములను హెచ్చించునట్లు ఆయన బలిష్టమైన చేతిక్రింద **దీన మనస్కులై యుండుడి.** |

## ఎందుచేత బహుమానములు తప్పుగా పరిగణించబడుచున్నవి ?

కొంతమంది బహుమానములేకుండగనే సేవ వుండాలని ఆశిస్తారు. అయితే సేవ వున్నచోట తప్పక బహుమానము వుంటుందనే సత్యం తెలుసుకోవాలి.

❖ బానిసలు కాదు కుమారులు : దేవుడు మనలను తన కుమారులుగా పరిగణించుచున్నాడు. ఆయన మనలను పైకిలేపాలని ఆశించుచున్నాడు.

❖ మత్తయి 10:42 : శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్ళు మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.

❖ 2 యెహాను 1:8 : వంచకుడును క్రీస్తు విరోధియునై యున్నాడు. మీరు మా మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టుకొనక మీరు పూర్ణ ఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి.

❖ యెహాను 14:2 : నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును, మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను.

**విశ్వాసపు నిర్మాణము** : మన నిత్యత్వము వైపు చూచినప్పుడు బహుమానమును గూర్చి ఆలోచిస్తాము. దేవుని యందు నమ్మికయుంచి మన బందత్వమును ఆయనలో ఏర్పరచుకుంటాము. అబ్రహాము, మోషే వంటి వారు పరలోకసంబందమైనవాటి కొరకు భూలోక సంబంధమైనవి విడిచిపెట్టిరి. భవిష్యత్తులో దేవుడు వారికి ఏది ఇవ్వబోతున్నాడు దానివైపు గురిపెట్టుకొని వారి విశ్వాసమువలన జీవించిరి. విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము. విశ్వాసము వలన ఆయన దగ్గరకు సమీపించగలము.

హెబ్రీ 11:13-16 : వీరందరూ ఆ వాగ్దానముల ఫలము అనుభవింపక పోయినను, దూరమునుండి చూచి వందనము చేసి, తాము భూమి మీద పరదేశులమును యాత్రికులమునై ఉన్నామని ఒప్పుకొని, విశ్వాసము కలవారై మృతి నొందిరి. ఇలాగు చెప్పువారు తమ స్వదేశమును వెదుకుచున్నామని విశదపరచుచున్నారు కారా? వారు ఏ దేశము నుండి వచ్చిరో ఆ దేశమును జ్ఞాపకమును ఉంచుకొనినయెడల మరల వెళ్ళుటకు వారికి వీలు కలిగి యుండును. అయితే వారు మరి శ్రేష్టమైన దేశమును అనగా పరలోక సంబంధమైన దేశమును కోరుచున్నారు. అందుచేత వారి దేవుడనని అనిపించుకొనుటకు దేవుడు వారిని గూర్చి సిగ్గుపడడు, ఏల యనగా ఆయన వారి కొరకు ఒక పట్టణము సిద్ధపరచి యున్నాడు.


యెషయా 53 ద్వారా బహుమానము వ్రాయబడెను. తన్ను తాను తగ్గించుకొనువారు బాధనొందుదురు. అయితే దేవుడు వారిపట్ల మంచి ప్రణాళికను కలిగివున్నాడని జ్ఞాపకము చేసుకొనవలెను. ఒక దినమున శ్రమను, వినయమును దేవుడు తీసివేయునని జ్ఞాపకముంచుకొనవలెను. అప్పుడు మనము దేవుడు ఇచ్చె కిరీటమును దరించుకొందుము.

# వినయము యొక్క మాదిరి

**బాధా లేక దీవెనా ?**: యేసు జీవితమునుండి మనము రెండు విషయములను తెలిసికొనవలెను. 1. యేసు భాప్తీస్మము పొందినప్పుడు ఆకాశమునుండి పావురము రూపములో వచ్చిన పరిశుద్ధాత్మాభిషేకము . 2. కొండపై రూపాంతరము పొందుట ప్రతిసారి ఆయన పరలోక దర్శనములను ప్రత్యేకమైన అభిషేకమును అనుభవించెను.

| రెండు అనుభవములు: | అద్భుత అనుభవము | కష్టమైన బాధ |
|---|---|---|
| 1. అభిషేకము<br>మార్కు 1: 9-11; 12-13, | ఆరు దినములలో యేసు గలిలయ లోని నజరేతు నుండి వచ్చి యొర్దానులో యోహాను చేత బాప్తీస్మము పొందెను. వెంటనే ఆయన నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చు చుండగా ఆకాశము చీల్చబడుటయు, పరిశుద్ధాత్మ పావురము వలె దిగి వచ్చుటయు చూచెను. మరియు- నీవు నా ప్రియ కుమారుడవు, నీయందు నేనానందించుచున్నాని యొక శబ్దం ఆకాశము నుండి వచ్చెను. **(మార్కు 1: 9-11)** | వెంటనే పరిశుద్ధాత్మ ఆయనను అరణ్యములోనికి త్రోసికొని పోయెను. ఆయన సాతాను చేత శోధింప బడుచూ అరణ్యములో నలుబది దినములు అడవి మృగములతో కూడా ఉండెను. మరియు దేవ దూతలు ఆయనకు పరిచర్య చేయుచుండిరి.<br>**(మార్కు 1: 12-13)** |
| 2. రూపాంతరము<br>మార్కు 9 : 1-8; 9-13 | మరియు ఆయన ఇక్కడ నిలచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచి చూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను నేను. ఆరు దినములు అయిన తరువాత యేసు పేతురును యాకోబును యోహానును మాత్రము వెంటబెట్టుకొని, యెత్తయిన ఒక కొండమీదికి ఏకాంతముగా వారిని తోడుకొనిపోయి, వారియెదుట రూపాంతరము పొందెను. అంతలో ఆయన వస్త్రములు ప్రకాశమాన మైనవియు మిగుల తెల్లనివియు ఆయెను; లోకమందు ఏ చాకలియును అంత తెల్లగా చలువ చేయలేడు. మరియు మోషేయు ఏలీయాయు వారికి కనబడి యేసుతో మాటలాడుచుండిరి. అప్పుడు పేతురు - బోధకుడా, మనమిక్కడ ఉండుట మంచిది; మేము నీకు ఒకటియు మోషేకు ఒకటియు ఏలీయాకు ఒకటియు మూడు పర్ణశాలలు కట్టుదుమని చెప్పెను; వారు మిగుల భయపడిరి గనుక తాను చెప్పవలసినదేమో అతనికి తెలియలేదు. మేఘమొకటి వచ్చి వారిని కమ్మగా - ఈయన నా ప్రియ కుమారుడు ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములనుండి పుట్టెను. వెంటనే వారు చుట్టూ చూచినపుడు, తమయొద్దనున్న యేసు తప్ప మరి ఎవరును వారికి కనబడలేదు. **(మార్కు 9 : 1-8)** | వారు ఆ కొండదిగి వచ్చుచుండగా - మనుష్య కుమారుడు మృతులలోనుండి లేచినపుడే గాని, అంతకుముందు మీరు చూచిన వాటిని ఎవరితోనూ చెప్పవద్దని ఆయన వారికి ఆజ్ఞాపించెను. మృతులలోనుండి లేచుట అనగా ఏమిటో అని వారొకనితో ఒకడు తర్కించుచు ఆ మాట మనస్సున ఉంచుకొనిరి. వారు - ఏలియా ముందుగా రావలెనని శాస్త్రులు చెప్పుచున్నారే, యిదేమని ఆయన నడిగిరి. అందుకాయన - ఏలీయా ముందుగా వచ్చి సమస్తమును చక్క పెట్టునను మాట నిజమే; అయినను మనుష్య కుమారుడు అనేక శ్రమలు పడి తృణీకరింప బడవలెనని వ్రాయబడుట ఏమి? ఏలియా వచ్చెననియు అతని గూర్చి వ్రాయబడిన ప్రకారము వారు తమకిష్టము వచ్చినట్టు అతని యెడల చేసిరనియు మీతో చెప్పు చున్నాని వారితో అనెను.<br>**(మార్కు 9 : 9-13)** |

యేసు ప్రత్యేక కృపను పొందిన ప్రతిసారి, వెంటనే అయన కష్ట సమయమును అనుభవించెను. ఆయన బాప్తీస్మం పొందిన తరువాత అరణ్యములో నలువది దినములు ఉపవాసమువుండగా అపవాదిచేత శోధింపబడునని పరలోకము నుండి ప్రకటించబడెను. కొండపై వరలోక ప్రకటన జరిగిన తరువాత యేసు సిలువ మార్గముగా బయలుదేరిచున్నట్లు మనము చూడగలము. ఆయన ఒక మూలకు తరిగి ఇక ముందు సహించవలసినదేది చూచెను. అప్పుడు ఆయన వెంటనే బాప్తీస్మము ఇచ్చు యోహానును గూర్చి తన శిష్యులతో చెప్పడం ప్రారంభించెను.



ఈ రెండు సంఘటనల ద్వారా దేవుడు మన జీవితంలో తగిన సమయమున తన కార్యములు చేయునని తెలుసుకొనవలెను. మనపట్ల దేవుడు కార్యములు చేయుటకు నమ్మకమైనవాడు.

సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి యేదియూ మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటే ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనీయడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతోకూడా తప్పించుకొను మార్గమును కలుగజేయును. (1 కొరిథి 10:13)

**మన జీవితములో ఎత్తు పల్లములు, కష్టములు, సుఖములు వచ్చునని జ్ఞాపకముంచుకొనవలెను.**

# వినయము యొక్క రకములు

మన జీవితములలో వినయము కలుగజేయుటకు దేవుడు కొన్ని మార్గములను పొందుపర్చెను.

1. **రోగము నుండి వినయము :** రోగము అవగాహన చేసుకోవడానికి ఒక కష్టమైన అంశము. మన రోగములను గూర్చి అర్ధంచేసుకున్నామని మనం అనుకొనునప్పుడు మనం కొన్ని అర్ధంలేని పరిస్థితులను ఎదుర్కొనవలసివస్తుంది. ఎందుచేతననగా అది ఒక సాధారణ అనుభవము. ప్రతీ సంఘటన దాని కారణములు ఉద్దేశములు కలిగివుంటుంది. ఈ రోగములు, వ్యాధులను గూర్చి యేసుతో చెప్పుకొనుట చాలా మంచిది.

" యేసు అది విని - ఈ వ్యాధి మరణము గురించి వచ్చినది కాదు. గాని దేవుని కుమారుడు దాని వలన మహిమ పరచబడునట్లు దేవుని మహిమ కొరకు వచ్చినదనెను. " (యోహాను 11: 4)

రోగము ద్వారా దేవుడు తన మంచి ఉద్దేశ్యమును నెరవేర్చుచున్నాడు. రోగము నుండి తగ్గించుకొనుటవలన అది ఒక ఆశీర్వాదము. నాకు రోగము వచ్చినపుడు నేను ఎక్కువ సమయమును బయట పనులలో నుండకుండ దేవునికి మరి దగ్గరగా సమీపించి ఆయన పాఠములను నేర్చుకుంటాను.

అవిశ్వాసముగలవారికి రోగము ఒక హెచ్చరిక. రోగము నమ జీవితము యొక్క వివిధ గుణములను మనలను మనము పునఃపరిశీలన చేసుకొనునట్లు మనలను కదిలిస్తుంది. మనం రోగములో మంచము మీద పడివుండు దానికి మన యొక్క ఆఫీసు (కార్యాలయము)నకును ఎంతో వ్యత్యాసముంది. మన సర్వోన్నతుడైన దేవుని యొక్క హస్తమును మన జీవితములో సందేహించని యెడల, మన శరీరము యొక్క బలహీనత, తగ్గింపు స్వభావాన్ని కలుగజేస్తుంది.

"స్వర్జను" ఈ క్రింది విధముగా చెప్పెను

"కొంత మంది పరిశుద్ధులైన క్రైస్తవులు పరలోకము చేరుటకై అధికరోగమును భరించవలసివుంటుంది" అని చెప్పెను.

2. **పాపము నుండి వినయము :** మనలో దాగియున్న చీకటిని ఎవరో ఒకరు బయటకి చెప్పేవరకు దానిని మనం చూడలేము. ఇతరులు మన గురించి చెప్పినప్పుడు మనలోవున్న లోపాలను చూడగలము. ఇతరులు మనలోవున్న లోపాలు ఎత్తిచూపినపుడు, మనం ఏ రీతిగా విఫలమైనామో ఆలోచించుకొని సిగ్గుపడతాము. ఎవరును తనకున్న బలహీనతను బయటకు చెప్పుకోవడానికి ఇష్టపడడు.

మన జీవితములో సరియైన దర్శనము కలిగివుండుటయే మన గురి. గలతీ 6:2-4 మనకు జ్ఞాపకము చేయుచున్నది.

ఒకని భారముల నొకడు భరించి, ఇలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి. ఎవడైనను వట్టివాడైయుండి తాను ఎన్నికైనవాడనని ఎంచుకొనిన యెడల తన్ను తానే మోసపరచుకొనును. ప్రతీ వాడును తాను చేయు పనిని పరీక్షించి చూచుకొనవలెను; అప్పుడు ఇతరులను బట్టిగాక తనను బట్టియే అతనికి అతిశయము కలుగును. (గలతీ 6: 24)

తీర్పు దినమునకు ముందు దిద్దుబాటు అంగీకరించుటకు వినయము మనలను శక్తిమంతులను చేయును. ఇప్పుడు మన పాపముల నుండి తగ్గించుకొనునట్టితే తీర్పుదినమున మనం సిగ్గుపడనవసరము లేదు.

2 కొరింథి 13:5లో ఈ విధముగా చెప్పుచున్నది. మీరు విశ్వాసముగలవారై యున్నారోలేరో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి; మీరు భ్రష్టులు కానియెడల యేసుక్రీస్తు మీలో నున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా?

3. అలంకరణ నుండి వినయము :- మనలో చాలా మంది వస్త్రాలంకరణ, నగల అలంకరణ, మ్యూజిక్‌లో ఏకాగ్రత, వ్యర్ధమైన మాటలు మొదలగు వాటిని ఇష్టపడుతుంటారు. వీటివలన మనుష్యులలో అహంభావము ఏర్పడుతుంది. వీటిని ప్రేమించేవారిని దుష్టులు అని బైబిలు చెప్పుచున్నది. వీరిని గూర్చి యెషయా ఈ క్రింది విధముగా చెప్పుచున్నాడు. "దుష్టులకు నెమ్మదియుండదని" యెహోవా సెలవిచ్చుచున్నాడు. (యెషయ 48:22)

"దుష్టులకు నెమ్మదియుండదని" నా దేవుడు సెలవిచ్చుచున్నాడు. (యెషయ 57:21)

"వారు పోయి నా మీద తిరుగుబాటు చేసిన వారి కళేబరములను తేరి చూచెదరు. వాటి పురుగు చావదు వాటి అగ్ని ఆరిపోదు. అవి సమస్త శరీరులకు హేయముగా ఉండును." (యెషయ 66: 24)

పత్రికలు, పుస్తకములు ఎక్కువగా చదువుట వలన మనలను మనం తగ్గించుకొని దేవుని యొక్క అలంకరణను ధరించుకొనగలము.

4. హింస నుండి వినయము : యేసు క్రీస్తు హింసను ధన్యతలలో ఒకటిగా గుర్తించెను. హింస మనలను మనం తగ్గించుకొనునట్లు చేస్తుంది.

నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్ములను నిందించి హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునపుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి; పరలోకమందు మీ ఫలము అధికమగును. ఇలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి. (మత్తయి 5:10-12)

దేవుని కొరకు మనం హింసింపబడుచున్నప్పుడు మన బందువులను, స్నేహితులను, గౌరవములను, కీర్తిని, ఐశ్వర్యమును లైంగిక వాంఛలను విడిచిపెట్టవలసివుంటుంది. మనకు హింసవచ్చినపుడు దేవుడు మనకు సమీపముగా వుంటాడు. మనము ఆయన నామము నిమిత్తము హింసింపబడవలసియున్నది. అందుచేతనే ప్రకటన గ్రంధములో మన విశ్వాసమును బలపరచుట కొరకు వ్రాయబడియున్నది.

ఆయన అయిదవ ముద్రను విప్పినప్పుడు, దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును వధింపబడినవారి ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని. వారు - నాథా సత్యస్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలు వేసిరి. తెల్లని వస్త్రము వారిలో ప్రతి వాని కియ్యబడెను; మరియు - వారివలెనే చంపబడుబోవువారి సహదాసులయొక్కయు సహోదరులయొక్కయు లెక్క పూర్తియగువరకు ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను. ఆయన ఆరవ ముద్రను విప్పినపుడు నేను చూడగా పెద్ద భూకంపము కలిగెను. సూర్యుడు కంబళివలె నలుపాయెను. చంద్రబింబమంతయు రక్తవర్ణమాయెను. (ప్రకటన 6:9-12)

ఆయన కొరకు హతసాక్షులగుటకై దేవుడు కొందరిని ఏర్పరచుచున్నాడు. హింస మనలను మనము తగ్గించుకొనుటకు గొప్ప ఆశీర్వాదముగా వుంటుంది. మనము పిల్లమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడా మహిమపొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడి వారసులము (రోమా 8:17)

మరణము నుండి వినయము : ప్రజలు మరణమును గూర్చి తరచూ మాట్లాడరు. అయితే మరణము మన నుండి ఎన్నడు దాగియుండలేదు. మరణము మనలను వెదుకుతూవుంటుంది. అమెరికాలోవున్న "పెంటాగాన్" ఉగ్రవాదులచే పేల్చివేయబడింది. మరణము అనేది మనకు తెలియకుండా వస్తుంది. మరణము ఎప్పుడు వచ్చునో ఎవరికిని తెలియదు. మరణమును గూర్చి మనం ఆలోచించుచునప్పుడు మనలను సమాధిచేయుటకు ఒక స్థలమున్నదని గ్రహించి మనలను మనము తగ్గించుకుంటాము. మనము మన్నులో నుండి తీయబడితిమి గనుక మరల మనము మన్నుతోకలిసిపోదుము. మరణమును గూర్చి ఆలోచించుట వలన తగ్గించుకొందుము. కీర్తన 90లో మోషే మరణమును గూర్చి వ్రాయుచున్నాడు.

నీ ఉగ్రతను భరించుచునే మా దినములన్నియు గడిపితిమి. నిట్టూర్పులు విడిచినట్టు మా జీవితకాలము జరుపుకొందుము. మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు. అధికబలమున్న యెడల ఎనుబది సంవత్సరములగును. అయినను వాటి వైభవము ఆయాసమే దుఃఖమే. అది త్వరగా గతించును మేము ఎగిరిపోవుదుము. (కీర్తన 90:9-10)

# యేసు - వినయము యొక్క స్థాపకుడు


## ఫిలిఫి 2:3-11

**ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 2:3-11లో పౌలు క్రైస్తవులు ఎందుకు తగ్గించుకొనవలెనో మూడు కారణములు తెలియజేయుచున్నాడు.**

1. **అపోస్తులుడైన పౌలు యొక్క హెచ్చరిక ( 2: 3-4)**
2. **యేసు క్రీస్తు యొక్క ఉదాహరణలను (మాదిరి) వివరించి చూపించుట ( 2: 5-8)**
3. **ఉన్నతమైన సిద్ధాంతము యొక్క ప్రోత్సాహము ( 2: 9-11)**

1. **అపోస్తులుడైన పౌలు యొక్క హెచ్చరిక ( 2: 3-4)** : అపోస్తులుడైన పౌలు దేవునిచే నియమించబడి, తగ్గింపు మనస్సునకు ఆజ్ఞాపించబడి, పరిశుద్ధాత్మాభిషేకము పొందెను. పౌలు రెండు సరియైన కంటి అద్దములను గూర్చి తెలియజేయుచున్నాడు.

   1. మొదటి సరియైన కంటి అద్దము : సరియైన స్వార్థ దృశ్యము "కక్ష చేతనైనను వృధాతిశయము చేతనైను ఏమియు చేయక" ( ఫిలిప్పి 2: 3 ఎ).



**మొదటి సరియైన కంటి అద్దము**

**సరియైన స్వార్థ దృశ్యము.**

ఈ విషయమును పౌలు కేవలము ఒక ప్రత్యేకమైన వారి గురించి చెప్పుట లేదు. మనం ఇతరులకంటే మంచి వారము, ఎక్కువ వారము పొరపాటులను మనలో నుండి తీసివేయుటకు లేఖనములు మనకు సరియైన కంటి అద్దములు.

ఎ) మనము ఇతర మనుష్యులవంటి వారము - కేవలము అస్థిరులము. సువార్త మన స్థిరమైన ఆశీర్వాదమును తెచ్చెను. నీతిమంతులును జ్ఞానులను వారి క్రియలును దేవుని వశమును సంగతిని, స్నేహము చేయుటయైనను ద్వేషించుటయైనను మనుష్యుల వశము లేదను సంగతిని, అదియంతయు వారివలన కాదను సంగతిని పూర్తిగా పరిశీలన చేయుటకై నా మనస్సు నిలిపి నిదానింప బూనుకొంటిని. ; సంభవించునని అన్నియు అందరికిని ఏకరీతిగానే సంభవించును; నీతిమంతులకును దుష్టులకును, మంచివారికిని పవిత్రులకును అపవిత్రులకును బలులర్పించువారికిని బలులనర్పింపనివారికిని గతియొక్కటే; మంచివారి కేలాగుననో పాపాత్ములకును అలాగుననే తటస్థించును; ఒట్టు పెట్టుకొను వారికేలాగుననో పాపాత్ములకును అలాగుననే తటస్థించును; ఒట్టు పెట్టుకొను వారికేలాగుననో ఒట్టుకు భయపడువారికిని అలాగుననే జరుగును. అందిరకి ఒక్కటే గతి సంభవించును, సూర్యుని క్రింద జరుగును. అందిరకిని ఒక్కటే గతి సంభవించును, సూర్యునిక్రింద జరుగువాటన్నిటిలో ఇది బహు దుఃఖకరము. మరియు నరుల హృదయము చెడుతనముతో నిండియున్నది, వారు బ్రదుకుకాలమంతయు వారి హృదయమందు వెర్రితనముండును, తరువాత వారు మృతుల యొద్దకు పోవుదురు ఇదియును దుఃఖకరము. (ప్రసంగి 9 : 1-3)


బి) మనమందరము దేవుని హస్తములచే తయారుచేయబడినవారము - అందరు సృజించబడినవారు (ఆది 1-2 అధ్యాయములు)

సి) మనమందరము పాపులము. మన బలహీనతలను, పొరపాటులను ఒప్పుకొనవలెను.

అలాగైన ఏమందుము? మేము వారికంటే శ్రేష్ఠులమా? తక్కువవారమా? ఎంతమాత్రము కాము. యూదులేమి గ్రీసు దేశస్థులేమి అందురును పాపమునకు లోనైయున్నారని యింతకుముందు దోషారోపణచేసియున్నాము. ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా - నీతిమంతుడులేడు, ఒక్కడు లేడు. గ్రహించువాడెవడును లేడు. దేవుని వెదుకు వాడెవడును లేడు. (రోమా 3: 9-11)

2. **రెండవ సరియైన కంటి అద్దము : ఇతరుల యొక్క సరియైన దృశ్యము :** "వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటే యోగ్యుడు యెంచును.

యేసు క్రీస్తు "నిన్ను వలె నీ పొరుగు వారి ప్రేమించమని ఆజ్ఞాపించెను. మనలను మనము తగ్గించుకొనవలెనని పౌలు ఆజ్ఞాపించెను.




**రెండవ సరియైన కంటి అద్దము**

**ఇతరుల యొక్క సరియైన దృశ్యము.**

**బి. యేసు క్రీస్తు యొక్క ఉదాహరణములు వివరణ ( ఫిలిప్పీ 2: 5-8)**

ఈ వాక్య భాగములో యేసు క్రీస్తు మూడు మెట్లు క్రిందికి దిగివచ్చెను.




మొదటి మెట్టు : ఆయన దేవునిలో సమానముగా వుంటాడు విడిచిపెట్టుకూడని భాగ్యమని యెంచుకొనలేదు (ఫిలి 2: 6-7ఎ) ఆయన మహిమను యెషయా 45:5-8లో చూడగలము.

2. రెండవ మెట్టు : మనుష్యుని పోలిక పుట్టెను (ఫిలి 2 : 7-8ఎ) యెషయా 45 : 9-10 దీని పోలికలు మనము చూడవచ్చును.

3. మూడవ మెట్టు : నీతి మంతుడైయుండి సిలువ మరణము పొందెను ( ఫిలి 2:8) యెషయ 53 : 4-7లో దీనిని గూర్చి చూడగలము.

ముగింపు : ఎవడైనను తన్ను తాను ఉపేక్షించుకొని నా సిలువన ఎత్తుకొని నన్ను వెంబడించని యెడల నాకు శిష్యుడిగా వుండనేరడు. లూకా 14:27)

**సి. ఉన్నతమైన సిద్ధాంతము యొక్క ప్రోత్సాహము ( ఫిలి 2:9-11)**

- తనను తాను హెచ్చించుకొను ప్రతీ వాడును తగ్గింపబడును; తనను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును. (లూకా 14:11)
- గర్విష్టులతో దోపుడు సొమ్ము పంచుకొనుట కంటే దీన మనస్సు కలిగి దీనులతో పొత్తుచేయుట మేలు. (సామె 16:19)
- గర్వహృదయులందరూ యెహోవాకు హేయులు; నిశ్చయముగా వారు శిక్షనొందుదురు. (సామె 16:5)
- ఆయన రక్తాపరాదమును గూర్చి విచారణ చేయునపుడు బాధపరచుబడువారిని జ్ఞాపకము చేసుకొనును. వారి మొర్రను ఆయన మరువడు. (కీర్త 9 : 12)

నీవు, నేను తగ్గించుకుంటామా అనేది ప్రశ్న కాదుగాని, ఎప్పుడు తగ్గించుకుంటాము అనేది ప్రాముఖ్యము కావున ఎప్పుడో బదులు ఇప్పుడే తగ్గించుకొనుట మంచిది.

**నీవు తగ్గింపు కొరకు ప్రభువుకు మొఱ్ఱపెట్టు**

ముగింపు : నీవు ఎవరవైనా సరే నీ గర్వమును క్షమించమని ప్రభుని ప్రార్థించు. నీవు తగ్గిన సమయములో హెచ్చింపబడినట్లు ఇతరులకు మంచి చేయుము. నీ హెచ్చించుకోవాలని ఆసిస్తే నీవు శపించబడతావు. వినయమను కలిగివుండి నిన్ను నీవు తగ్గించుకొనునట్టైతే ఆయన తగిన సమయంలో నిన్ను హెచ్చిస్తాడు.

సారాంశము : ఒక క్రైస్తవునిగా తగ్గింపు మనస్సును గూర్చి మూడు విషయములను తెలియజేసెను. నీవు తగ్గించుకొనిన వ్యక్తినైనా ఇంకను తగ్గించుకొనుయుండుటకు సిద్ధముగా వుండుము. సరియైన రెండి కంటి అద్దములను జ్ఞాపకము చేసుకొనుము. మనపట్ల, ఇతరులపట్ల సరియైన దృశ్యములను కలిగివుండమని పౌలు ఆజ్ఞాపించెను. తన్నుతాను ఉపేక్షించుకొనిన యేసు యొక్క మాదిరిని అనుసరించుము.

# వినయము మరియు నాయకత్వము

వినయము మరియు నాయకత్వము ఈ రెండును ఒక దానికొకటి వ్యతిరేకముగా వుంటాయి. అయితే యేసు క్రీస్తు మనకందరికి ఒక మాదిరి చూపెను. ప్రస్తుత దినాలలో సంఘములలో కమిటీలు వుండుటవలన వినయము కంటే కలహములు ఎక్కువగుచున్నవి. నేటి సంఘ నాయకులకు, పెద్దలకు వినయము ఎంతో అవసరమైయున్నది. జెబెదయ కుమారుల తల్లి తన కుమారులతో యేసు యొద్దకు వచ్చి ఉన్నతమైన పదవులు తమ కుమారులకు ఇవ్వమని యేసును అడుగగా యేసు ఈ క్రింది విధముగా సెలవిచ్చెను.

ఈ ప్రకారమే కడపటివారు మొదటి వారగుదురు, మొదటి వారు కడపటివారగుదురు. యేసు యెరూషలేమునకు వెళ్లనైయున్నప్పుడు ఆయన పండ్రెండుమంది శిష్యులను ఏకాంతముగా తీసికొనిపోయి, మార్గమందు వారితో ఇట్లనెను. - ఇదిగో యెరుషలేమునకు వెళ్ళుచున్నాము; అక్కడ మనుష్య కుమారుడు ప్రధానయాజకులకును శాస్త్రులకును అప్పగింపబడును; వారాయనకు మరణశిక్ష విధించి, ఆయనను అపహసించుటకును కొరడాలతో కొట్టుటకును సిలువవేయుటకును అన్యజనులకు ఆయనను అప్పగింతురు; మూడవ దినమున ఆయన మరల లేచును. అప్పుడు జెబెదయి కుమారుల తల్లి తన కుమారులతో ఆయనయొద్దకు వచ్చి నమస్కారముచేసి యొక మనవి చేయబోగా - నీవేమి కోరుచున్నావని ఆయన అడిగెను. అందుకామె - నీ రాజ్యమందు ఈ నా యిద్దరు కుమారులలో ఒకడు నీ కుడివైపునకు ఒకడు నీ యెడమ వైపునను కూర్చుండ సెలవిమ్మని ఆయనతో అనెను. అందుకు యేసు - మీరేమి అడుగుతున్నారో అది మీకు తెలియదు; నేను త్రాగబోవు గిన్నెలోనిది మీరు త్రాగ గలరా? అని అడుగగా వారు - త్రాగగలమనిరి. ఆయన - మీరు నా గిన్నెలోనిది త్రాగుదురు గాని నాకుడి వైపునను నా యెడమవైపునను కూర్చుండనిచ్చుట నా వశమున లేదు; నా తండ్రిచేత ఎవరికి సిద్ధపరుచబడెనో వారికే అది దొరకునని చెప్పెను. (మత్తయి 20 : 16-23)

ఇక్కడ ఉన్నతమైన పదవులు కోరునందున యేసు వారిని గద్దించలేదని మనం గ్రహించవలెను. యేసు సిద్ధబాటును గూర్చి మాత్రమే వారితో చెప్పెను. నేను త్రాగబోవు గిన్నెలోనిది మీరు త్రాగగలరా? వారు మేము త్రాగగలమనిరి గాని వారు నిజముగా త్రాగుటకు సిద్ధముగా లేరు. వినయము అను గొప్ప పాత్రను మీరు అనుభవించెముందు దేవుడు వారియొక్క హృదయములో గొప్ప పనికి కలిగివున్నాడు. యేసు సిలువయొద్ద వారు నిలబడివుండక పారిపోయిరి కావున ఆ దృశ్యము వారిలో సిద్ధపాటు లేదని తెలియుచున్నది. ఆ తరువాత మాత్రం పరిశుద్ధాత్మ వారి జీవితములలో గొప్ప శక్తిగల కార్యములు చేసెను. (1 తిమోతి 3 : 1). దీని నుండి మనకు మూడు విషయములు తెలియుచున్నవి.

1. మనము చేయవలసియున్నదానికంటే మనము ఎక్కువగా మన స్వార్థము కొరకే ఆలోచిస్తాము.
2. మనకు మంచి కోర్కెలు వుంటాయి కాని వాటిని చేయడానికి మనలో సామర్థ్యము లేకపోవుట.
3. దేవుడు ఒక్కొక్కసారి తగ్గింపు మార్గమునకు తన శిష్యులను పిలిచి హతసాక్షిగా మారుస్తాడు.

మిగిలిన శిష్యులను గూర్చి యేసు ఈ క్రింది విధముగా సవాలు విసిరెను.

తక్కిన పదిమంది శిష్యులు ఈ మాట విని ఆ యిద్దరు సహోదరులమీద కోపపడిరి. గనుక యేసు తనయొద్దకు వారిని పిలిచి - అన్యజనులలో అధికారులు వారిమీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో అలాగుండ కూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు , ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకు వచ్చెనని చెప్పెను. (మత్తయి 20 : 24-28)

| లోకములో గొప్పవారు | దేవుని రాజ్యములో గొప్పవారు |
|---|---|
| వారు అధికారము చేస్తారు | వీరు ఇతరులకు సేవకులుగా వుండి ఇతరుల యొక్క అవసరతలను తీరుస్తారు. ( గ్రీకులో "డయాక్‌నోస్ " అనగా సేవకుడు) |
| ఇతరులను అధికారముతో ఆజ్ఞాపిస్తారు | వీరు ఇతరులను ఆజ్ఞలను పాటించి బానిసలుగా వుంటారు. (గ్రీకులో 'డూలోస్' అనగా బానిస) |

క్రైస్తవ శిష్యులలో ఎటువంటి గర్వము లేకుండా ఇతరుల యొక్క అవసరాలు తీర్చుటలో శ్రద్ధవహించి వినయము కలిగి వుండవలెను. "మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు కాని పరిచారము చేయుటకు వచ్చెను."

# శరీరముకై చనిపోవుట

## క్రైస్తవుని యొక్క శక్తి

రోమా 6-8 అధ్యాయములపై క్లుప్త వివరణ

క్రైస్తవ జీవితమును గూర్చి పౌలు తేటగా తెలియజేయుచున్నాడు. భాప్తీస్మమును గూర్చి మనలను శక్తిమంతులను చేయుచున్నాడు. అనగా భాప్తీస్మము పొందునపుడు మనము " నీటి క్రిందకు వెళ్లడము మరియు పైకి లేవడము" ను గూర్చి చెప్పుచున్నాడు. క్రీస్తు సిలువపై చేసిన కార్యమును మాత్రము విలువను ఇవ్వక ఆయన మనలను ఏ రీతిగా విడుదల చేసాడనే దానిని గూర్చి పౌలు వివరించుచున్నాడు.

మనము పలుమార్లు తన మరణము ద్వారా ఏమి నెరవేర్చినాడో బోధిస్తూవుంటాము. దీనివిషయమై పౌలు రోమా 3,4 అధ్యాయములలో మాట్లాడుచున్నాడు. రోమా 5వ అధ్యాయము మనకు క్రీస్తుతోవున్న ఐక్యతను గూర్చి తెలియజేయు చున్నను విశ్వాసము ద్వారా మనము క్రీస్తుతో ఐక్యమైయున్నాము. రోమ 6వ అధ్యాయములో ఈ ఐక్యత మన జీవితమనకు మూడు విషయములను తెలియజేయుచున్నది. 1. నీటిలోనికి వెళ్లడము 2. నీటి క్రింద వుండడము 3. పైకి లేవబడడము.

ఒక వస్త్రమును మనము నీటిలో పెట్టి పైకి తీసినట్టుగా, మనము భాప్తీస్మమును గూర్చి ఒకడు పశ్చాతాపపడకుండ, చనిపోకుండా నిత్య జీవనమును పొందవచ్చును అని కొందరు భావిస్తుంటారు. అయితేతాను చనిపోలేదు. సమాధి చేయబడలేదు అనగా తన శరీర క్రియలు సమాది చేయబడలేదు. కావున అతడు ఏ రీతిగా నిత్య జీవాన్ని పొందుకుంటాడు.

# వినయము

మనము ఒకసారి మన పాపమును గూర్తించునపుడు దానిని విడిచిపెట్టి స్వస్థి చెప్పవలెను. మనము భాప్తీస్మము పొందినపుడు మన పాపములు సమాది చేయబడెను గనుక వాటికి ఇక మనం బానిసలుగా వుండరాదు. రోమా 6 : 10-12 లో ఈ క్రింది విధముగా పౌలు తెలియజేయుచున్నాడు.

ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విషయమై, ఒక్క మారే చనిపోయెనుగాని ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు. అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగాను మిమ్మును మీరే ఉంచుకొనుడి. కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి. (రోమా 6: 10-12)

పాపమును అసహ్యించుకొనుడి : మనలో వున్న శరీరాశలు, నేత్రాశలు, జీవపుడంబము మనలను పాపమునకు నడిపించును. కావున వాటిని మనము అసహ్యించుకొనునప్పుడు వాటికి మనము దూరముగా వుంటాము. వాటిని అసహ్యించుకొని పరిశుద్ధాత్మకు లోబడివుండవలెను.

# గర్వము

ఈ భూమిపై మన శరీర క్రియలను వదలుకోలేము. అందుచేతనే రోమా 6 : 10లో మీరు పాపము విషయమై మరిణించుయున్నారని మిమ్మును మీరు యోచించుకొనుడి. రోమా : 7 : 1-6 పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు

సహోదరులారా, మనుష్యుడు బ్రతికినంత కాలము ధర్మశాస్త్రమతనిమీద ప్రభుత్వం చేయుచున్నదని మీకు తెలియదా? ధర్మశాస్త్రము ఎరిగిన మీతో మాట్లాడుతున్నాను. భర్తగల స్త్రీ భర్త బ్రతికి యున్నంత వరకే ధర్మశాస్త్రముల వలన అతనికి బద్ధురాలుగాని, భర్త చనిపోయిన యెడల భర్త విషయమైన ధర్మశాస్త్రమునుండి ఆమె విడుదల పొందును. కాబట్టి భర్త బ్రతికి యుండగా ఆమె వేరొక పురుషుని చేరిన యెడల వ్యభిచారిణి అనబడునుగాని, భర్త చనిపోయిన యెడల ఆమె ధర్మశాస్త్రములనుండి విడుదల పొందునుగనుక వేరొక పురుషుని వివాహము చేసుకొనినను వ్యభిచారిణి కాకపోవును. కావున నా సహోదరులారా, మనం దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు మృతులలోనుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మ శాస్త్రము విషయమై మృతులైతిరి. యేలయనగా మనము శరీర సంబంధులమై ఉండినపుడు మరణార్ధమైన ఫలమును ఫలించుటకై, ధర్మశాస్త్రముల వలనైనా పాపేచ్ఛలు మన అవయవములలో కార్యసాధకములై యుండెను. ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితి గలవారముకాక ఆత్మానుసారమైన నవీన స్థితి గలవారమై సేవ చేయుచున్నాము. (రోమా 7: 1-6)

శరీరము పాడుచేసేది అయినా మనం దానినే అనుసరిస్తూంటాము. దానికే యధావిధిగా సేవచేస్తూంటాము. క్రీస్తు ద్వారా మనం శరీరము నుండి స్వతంత్రులమయ్యాము. అయితే మనమింకను పాత స్వభావమును అనుసరించుచున్నాము. నిజముగా మనం శరీరమును అసహ్యించుకొనుచున్నామా? మనము నిజముగా ఒప్పింపజేయబడినామా? పౌలు ఇంకను తన శరీర స్వభావాన్ని అనుసరించి చెడ్డ ఫలితాలను భరిస్తున్నట్లుగా చెప్పుచున్నాడు. అయితే అతడు ఆత్మఫలములను అనుగ్రహించి క్రీస్తును వెంబడించాలని ఆశించుచున్నాడు ( రోమా 7) (గలతీ 5) శరీరము దేవునికి విరోదమైనది గనుక అది ఎల్లప్పుడు మరణమును తెస్తుంది ( రోమా 8) మన శరీరముల కొరకు మనము జీవించరాదు. మన కొరకు మనము జీవించనవసరము లేదు. మన కొరకు మనము జీవించుట మంచిది కాదు. కావున దీనినే "శరీరమునకై - చనిపోవుట" అని అందురు. మన శరీరము కొరకు జీవించక ఆత్మకు సేవ చేయుటకై జీవించాలని గుర్తించవలెను.

**పాత స్వభావమునకు స్వస్తి చెప్పి సమర్పణ చేసుకొనుట :**

**1. పాత స్వభావము దేవునికి విరోదమైన తెలుసుకొనవలెను. 2. ఆత్మను సేవించుటకు ఆశపడవలెను.**

మన పాత స్వభావమును విడిచిపెట్టి క్రీస్తుయేసు అనుగ్రహించిన శక్తిని మనం పొందుకొనినప్పుడు అభివృద్ధి చెందగలము. శరీరమునకై చనిపోవుట అనగా మనకొరకు జీవించక క్రీస్తు కొరకు జీవించుట అని అర్థము పౌలు 1 కొరింథి 15 : 31 లో "నేను అను దినము చని పోవుచున్నాను " అని చెప్పుచున్నాడు. ఇది ఒక క్రమమైన యుద్ధము. ఇది ఒక అనుదిన యుద్ధము. పౌలు గొప్ప అపోస్తులుడైయుండి, ఎన్నో అద్భుతాలు చూచి క్రీస్తు సాక్షిగా వుండి అతడు ఇంకను అనుదినము చనిపోవుచున్నాడు. కావున మనము కూడా పౌలు వలె అనుదినము చనిపోయేవారముగా వుండాలి.

**నీవు ఉదయమున లేచిన వెంటనే చేయవలసిన ప్రార్థనను ఇక్కడ తెలియజేయుబడినది :**

## ప్రార్థన

ప్రియమైన ప్రభువా ! ఈ దినము నేను నీకు నమ్మకముగా జీవిస్తాను. ఈ దినము నీకు నమ్మకుగా ఉంటానని తెలుపుచున్నాను. నిన్ను తప్ప నేను ఎవరిని ప్రేమించను. నా కొరకు నేను చేసుకునేది ఏమీ లేదు. ఎందుచేతననగా నాకు సరిపడా పాప స్వభావము నాలోనే యున్నది. దేవా ! నీ ప్రేమ కనికరములను నాపై చూపు. నీ కార్యములు, దయగల మాటలచే నా జీవితములో ప్రకాశించు. నా పాపాలు క్షమించి నన్ను శుద్ధినిగా చేయుము. ఈ పరిశుద్ధాత్మతో నన్ను పరిపూర్ణముగా చేయండి. నీ వినయముగల మార్గము అనుసరించునట్లు నీ ప్రేమతో నన్ను నడిపించండి. యేసు నామమును మనవి చేయుచూన్నాను త ఆమెన్.

# మోషె నుండి నేర్చుకొనుట

## భూమిపై మిక్కిలి వినయముగల వ్యక్తి (కీర్తన 90)

మోషె నుండి మనము నేర్చుకొనవలసినది చాలా వున్నది. మోషె దేవునికి చాలా సమీపముగా వుండేవాడు. మొషె చాలా వినయము గల వాడు

### "మోషె భూమి మీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు " సంఖ్యా 12:3

**దేవునితో మోషెకున్న అన్యోన్య సహవాసము గొప్ప విలువను తెచ్చెను.**

90వ కీర్తన నుండి మోషే జీవిత దృశ్యములపై విమర్శనలను వచన వెంబడి వచనములను ఈ క్రింది తెలుపబడెను. ఆయన దృశ్యములను మనము దత్తతచేసుకుంటే మనం సాత్వికమును జ్ఞానమును పొందుదుము.

| దైవజనుడైన మోషె యొక్క ఒక ప్రార్థన | 90వ కీర్తన వచనములు | ప్రతి వచనముపై విమర్శనలు |
|---|---|---|
| జీవిత ఆశ్రితుడు (కీర్తన 90:1) | ప్రభువా, తరతరములనుండి మాకు నివాసస్థలము నీవే. | దేవుడు తయారుచేసిన దానిపై తప్ప మనం దేనిపైన నివసించలేము. |
| దేవునియొక్క నిత్యమైన ప్రకృతి హెచ్చించవలెను. (కీర్తన 90:2) | పర్వతములు పుట్టక మునుపు భూమిని, లోకమును నీవు పుట్టింపక మునుపు యుగయుగములు నీవే దేవుడవు. | దేవుడు ఎల్లప్పుడు తన మహోన్నతలో వున్నవాడు. దేవుడు కాలము కంటే పైన వున్నవాడు దానిని ఆయన మానవుని కొరకు సృష్టించెను. మనపైన గాని ఏ ఒక్కరిపైన గాని దేవుడు ఆశ్రితుడు (ఆధారపడు వాడు) కాడు. |
| మన వెనుక స్థితిని జ్ఞాపకము చేసుకొనవలెను (కీర్తన 90:3) | నీవు మనుష్యులను మంటికి మార్చుచున్నావు - నరులారా, తిరిగిరండని శలవిచ్చుచున్నావు. | మట్టిలో నుండి తీయబడినాము గనుక మట్టిలోనే కలిసిపోవుదుము. అయితే మనము దేవుడు నియమించిన దానికంటే ఎక్కువ కాలము అనిఆలోచించుకుంటాము. |
| కాలములో కట్టబడియున్నాము (కీర్తన 90:4) | నీ దృష్టికి వేయి సంవత్సరములు గతించినా నిన్నటివలెనున్నవి. రాత్రియందలి ఒక జాముపలె నున్నవి. | దేవుడు కాలమును అధికమించిన వాడు మనమైనతే కాలములో కట్టబడియున్నాము. |
| జ్ఞాపకములు కొట్టుకొని పోయెను. (కీర్తన 90 : 5-6) | వరదచేతనైనట్టు నీవు వారిని పారగొట్టివేయగా వారు నిద్రింతురు. ప్రొద్దున వారు పచ్చగడ్డివలె చిగురింతురు. ప్రొద్దున అది మొలచి చిగురించును. సాయంకాలమున అది కోయబడి వాడబారును. | వరద నీరువలె మానవుని కష్టము కొట్టుకొనిపోవును. ఇక జ్ఞాపకములు ఉండవు. ఒక దినములో మొలిచి ఎండిపోవు పువ్వు వంటిది |
| తీర్పు క్రింద వున్నాము (కీర్తన 90 : 7) | నీ కోపము వలన మేము క్షీణించుచున్నాము. నీవు ఉగ్రతను బట్టి దిగులు పడు చున్నాము. | దేవుడు మనలను సృష్టించినప్పటికి దేవుని ఉగ్రత మనపై వున్నది. మరణము. మన శరీరములను చీల్చివేయును. |
| వెల్లడి చేయబడెను (కీర్తన 90 : 8) | మా దోషములను నీవు నీయెదుట నుంచుకొని యున్నావు. నీ ముఖ కాంతిలో మా రహస్య పాపములు కనబడు చున్నవి. | మానవుని ఎదుట మన పాపములను దాయగలముగాని దేవుని యెదుట దాయలేము. ప్రతీ పాపము, ప్రతి ఆలోచన, ప్రతి క్రియ సృష్టికర్త వెల్లడిచేయును. |
| పాతయుగపు దోషము (కీర్తన 90 : 9) | నీ ఉగ్రతను భరించుచునే మా దినములు అన్నియు గడిపితిమి. నిట్టూర్పులు విడుచు నట్లు మా జీవితకాలము జరుపు కొందుము. | మన ఆత్మలో మనం యవనస్తుల మయి వుండవచ్చు గాని దేవుని తీర్పు దినమున మన నిజమైన వయస్సు బయటపడుతుంది. |

| | | |
|---|---|---|
| దినములు లెక్కింపబడినవి (కీర్తన 90 : 10) | మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు. అధిక బలము యున్నయెడల ఎనబది సంవత్స రములగును. అయినను వాటి వైభవము ఆయాసమే దుఃఖమే. అది త్వరగా గతించును మేము ఎగిరిపోవుదుము. | మన దినములు లెక్కించబడినవి. వృద్ధులైన వారు మన దినములు పరిమితములైయున్నవి అవి కొద్ది కాలమే అని తెలిసికొందురు. |
| అజ్ఞానము (కీర్తన 90 :11) | నీ ఆగ్రహ బలము ఎంతో ఎవరికి తెలియును? నీకు చెందవలసిన భయము కొలది పుట్టు నీ క్రోదము ఎంతో ఎవరికి తెలియును? | మనము ఏమైయున్నాము మనకు తెలియదు ఆయన తీర్పు దినమున జరిగే సూచనలు మనకు తెలియదు. |
| జ్ఞానమును పొందుకొనుట కీర్తన 90 : 12 | మాకు జ్ఞాన హృదయము కలుగునట్లుగా చేయుము మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము. | మన దినముల యొక్క విలువను తెలుసుకొనునపుడు మాత్రమే జ్ఞానము వచ్చును. |
| కరుణను వెదకుట (కీర్తన 90 :13) | యెహోవా, తిరుగుము ఎంత వరకు తిరుగక ఉందువు? నీ సేవకులను చూచి సంతాప పడుము. | దేవుని తీర్పు నుండి మనకు విడుదల అవసరము. ఆయన యొద్ద సహాయము వెదుకుదుము. |
| కృపను వెదకుట (కీర్తన 90 : 14) | ఉదయమున నీ కృపతో మమ్మును తృప్తి పరచుము అప్పుడు మేము మా దినములు అన్నియు ఉత్సాహించి సంతో షించెదము. | ఆయన యొద్దనుండి నిజమైన జీవితము వచ్చును. ఆపత్కాల మందు మన దినములన్నిటిలో ఆయన మనపట్ల ప్రేమ దయ చూపును. |
| కృతజ్ఞతను అభివృద్ధి చేసుకొనుట (కీర్తన 90 : 15) | నీవు మమ్మును శ్రమ పరచిన దినముల కొలది మేము కీడును ననుభవించిన యేండ్ల కొలది మమ్మును సంతోషపరుచుము. | దేవుడు ఇక్కడ ఈ దుష్ట లోకములో మనలను సంతోషపరచగలడు. దీనికొరకై కృతజ్ఞతా హృదయం దయ చేయమని దేవునిని అడుగుదాం. |
| ఆశీర్వాదములు అందించుట (కీర్తన 90 : 16) | నీ సేవకులకు నీ కార్యము కనపరచుము. వారి కుమారులకు నీ ప్రభావము చూపించుము. | మన దినములు కొంచెమె గనుక మనము తెలుసుకొనిన దేవుని యొక్క ఆశీర్వాదములను మన పిల్లలకు అందించుటకు ఆశపడు చున్నాము. |
| విలువను స్థాపించుట (కీర్తన 90 : 17) | మా దేవుడైన యెహోవా ప్రసన్నత మా మీద నుండును గాక మా చేతిపనిని మాకు స్థిర పరచుము మాచేతి పనిని స్థిర పరచుము. | మనము చేసేది విలువైనదిగా చేయువాడు దేవుడు. మన చేసేది ఎందుకు కూడా పనికి రాకపోయిన దానికి బలపరచు వాడు ఆయనే. |

# వినయము నేర్చుకొనుటపై సాక్ష్యములు

**సమస్తమును దేవునికి నేను తిరిగి ఇచ్చితిని :** ఆదివారము తెల్లవారు జామున ఇంకా నా కుటుంబస్థులు నిద్ర నుండి లేవకముందే నేను గడ్డము గీసుకొనుచున్నాను. హఠాత్తుగా నా గుండెల్లో నొప్పి వచ్చి ఊపిరి పీల్చుకొనుటకు కష్టమయినది. నేను త్వరగా గడ్డము గీసుకొని చదువుకోవడానికి లోపలికి వెళ్లితిని. నేను ఆదివారము సంఘములో ప్రసంగించడానికి నాకు శక్తి లేకపోవడము మాత్రమేగాక ఆదివారము సంఘమునకు వెళ్లడానికి కూడా శక్తి లేకపోయినది. నేను నేలపై పడి, నన్ను నేను తగ్గించుకొనియున్నాను. నా మనస్సులో నా కుటుంబమును పరిచర్యను గూర్చి ఆలోచిస్తున్నాను. నేను మోకాళ్ళు వేసి కన్నీళ్ల ప్రార్థన చేస్తూ - నా భార్య, నా పిల్లలకు వరుసగా ఒక్కొక్కరికి నా చివరి మాటలు చెప్పి నేను దేవుని యొద్దకు వెళ్లి పోవుచున్నాను సంఘమును, పరిచర్యను మీరే చూచుకొండని చెప్పి దేవుడు నా కప్పగించిన పరిచర్యను వారికి అప్పగించితిని. నేను వెళ్లిపోవడానికి సిద్ధముగానే వున్నాను గాని ప్రభువు మరికొంతకాలము నన్ను వుంచుటకు నిశ్చయించుకొనెను. గనుక కొంతమంది స్నేహితులు నా కొరకు ప్రార్థించగా నా గుండె నొప్పి తగ్గినది. నా గుండె నొప్పి ద్వారా ప్రభులో నేను మిక్కిలి వినయముగా తగ్గించుకొన్నాను.

**నేను వెనుకను, చివరను, తక్కువలోను వుంటాను**

ఇది 6 సం॥ బాలుని యొక్క సాక్ష్యము

## నేను చేసేవి

- సిలువ వేయబడిన క్రీస్తుపై నా కన్నులు వుంచుదును.
- క్రీస్తు ప్రేమ వలన శక్తిపొందుదును.
- పరిశుద్ధాత్మ యొక్క వాగ్దానములకు వెంటనే నేను లోబడుతాను.
- నేను వెనుకను, చివరిలో తక్కువ వాడుగా వుంటాను.
- నా నిత్యమైన బహుమానము కొరకు ఎదురు చూస్తాను.

"వీటిలో కొన్ని నా జీవితములో ఏ రీతిగా నిజమైనవో మీతో చెప్పాలని ఆశిస్తున్నాను.

ఆరాధన సమయములో ప్రతిరోజు మా కుటుంబములోవున్న పిల్లలందరము ఒక బుట్టలోవున్న వ్యాపార కార్డును తీస్తువుంటాము. ప్రతి కార్డుపైన ఒక నెంబరు వుంటుంది. మొత్తం '6' కార్డులు వుంటాయి. 5,4,3,2 నెంబరుగల కార్డులను తీసిన వారు "సోఫా" లో కూర్చోవాలి. 1,6 నెంబరుగల కార్డులను తీసినవారు కుర్చీలలో కూర్చోవాలి. రెండుసారుల నేను కుర్చీలో కుర్చొని నా "సోఫా"లో ఎవరోకరిని కూర్చోపెట్టాలని ఆశించి నా స్థానములో వారిని కూర్చోపెట్టేవాడ్ని. నేను వెనుకటి వాడను, కడపటివాడను, తక్కువవాడనై యున్నాను.

ఒక రోజున నేను ఒక వేన్‌లో మధ్య సీటులో కూర్చున్నాను. "నీనా" ప్రక్కన "సుజన్న" కూర్చోవాలని ఆశపడింది. నేను వారిద్దరికి మధ్యలో వున్నాను. అప్పుడు నేను లేచి "సుజన్న"కు సీటు ఇచ్చి నేను వేరొక చోటు కూర్చున్నాను. కాబట్టి మనం తగ్గించుకొనుటలవలన మనకు ఎంతైన మేలు వున్నది."

**2. నిన్ను నీవు తగ్గించుకొనుటకై నీవు వినిన వాటిని, అనుసరించిన వాటిని పంచుకొనుము.**

**వినయమును వెదుకుటకు కొన్ని మెట్లు**

1. ఉద్దేశ్యపూర్వకముగా వినయము వెదుకుడి : వినయము నీ దగ్గరకు వస్తాదని వేచియుండవద్దు. నీవు దానిని వెదుకు. మనం తగ్గించుకొనవలెనని ఆజ్ఞాపించుబడినాము. నాకు నేను పొగుడుకొనుటకంటే తగ్గించుకొనుట చాల ముఖ్యము.
2. దేవుని యొద్ద నీ పాపములు ఒప్పుకొనుము : మత తప్పిదములను ఒప్పుకొనుటవలన మనకు వినయము వస్తుంది. మనకు మనము తగ్గించుకుంటాము.
3. సాధ్యమైన యెడల అను దినము ఒక ఆధ్యాత్మిక మాస పత్రిక నీతో వుంచుకో.
4. మంచి ఆత్మీయ స్నేహితుడ్ని సంపాదించుకో.
5. ఇతరులను మెచ్చుకొనుట ప్రారంభించు.
6. ఇతరులు వినయముతో వారి సమస్యలను నీతో చెప్పుకొనునపుడు జాగ్రత్తగా విను.
7. ఇతరులతో కలసి జీవించు.
8. పాపము చేయనివాడువలె నీవు ఇతరులను విమర్శించకు.
9. రోగము మనలను సాత్వికులుగా చేస్తుంది. గనుక దానిని బట్టి దేవునికి వందములు చెప్పుము.
10. మనము లేకుండగా దేవుడు తన ప్రణాళికను నెరవేర్చుకోగలడన్న సత్యమును అంగీకరించు.
11. మరణము పరిమితమైవున్నది అని అంగీకరించు.
12. ప్రజలు త్వరలో మనలను మరచిపోతారు అని గుర్తించుకో.
13. సమస్తమును పైనుండి ఇవ్వబడినదని గుర్తించుకో.
14. ఆత్మవరములు పరిశుద్ధాత్మ ద్వారా అనుగ్రహింపబడునని తెలుసుకొనుము.
15. అనుదినము దేవుని కృప కొరకు కనిపెట్టుము.
16. దేవునికి సమీపముగా వుండు.
17. దేవుని వాక్యము చదవుము.
18. దేవునిని పూర్ణ హృదయముతో సేవించు.
19. నిన్ను నీవు పరిశీలించుకొని నీ సంఘమును కూడా పరిశీలించుము.
20. ఉపవాసముండుము.
21. నీ చుట్టువున్న వారిపై దేవుని యొక్క రెండొంతుల ఆత్మలను కుమ్మరించునట్లు దేవునిని ప్రార్థించు.